


# మనం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల, నారాయణ పేట, వనపర్తి

గురువారం | 18 జూన్ 2026 | పేజీలు 12 | www.manamepaper.com


## రూ.2.80 కోట్ల అభివృద్ధి పనులను

# ప్రారంభించిన మంత్రి జూపల్లి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎక్స్రే ప్రారంభం

### రెండు ఇందిరమ్మ గృహాలు, సబ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు





**వీపనగండ్ల మండలంలోని పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం మండలంలోని గోపాల్దిన్నె గ్రామంలో నిర్మించిన 33/11 కెవి సబ్ స్టేషన్ ను రెండు కోట్ల 12 లక్షల 53000 రూపాయలతో నిర్మించిన సబ్ స్టేషన్, వీపనగండ్ల సామాజిక ఆరోగ్య కేంద్రం లో రూ. 16 లక్షల 50 వేలతో ఏర్పాటుచేసిన ఎక్సరే మిషన్ను నాబార్డ్ నిధులతో రూ. 42 లక్షల కస్తూరిబా పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి, మహిళా సంఘాలకు ప్రభుత్వం కల్పించినటువంటి బస్సును అదేవిధంగా రెండు ఇందిరమ్మ గృహాలను మంత్రి జూపల్లి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.**

ఉమ్మడి మహబూబ్ నగర్, జూన్ 17 (మనం బ్యూరో) : ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రజా పాలన ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ఎదగడం కోసం, మహిళలకు స్వయంగా ప్రభుత్వమే కొన్ని పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. అందులో

- మిగతా 2లో..

# బస్సులు భద్రమేనా?

## తల్లిదండ్రుల గుండెల్లో ఆందోళనల రోద!




**స్థానిక మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల విద్యనభ్యసిస్తున్న చిన్నారి విద్యార్థుల తల్లిదండ్రులు గుసగుసలు,బహిరంగంగానే వినిపిస్తున్నాయి.బుధవారం నేటి రోజుల్లో పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు పడే తపన అంతా ఇంతా కాదు.ఫీజుల భారమైన పర్లేదు.మా కంటిపాపలకు మంచి చదువు దక్కాలే అనే నినాదంతో నిత్యం ఆరాటపడుతున్నారు. ఉదయాన్నే పిల్లలకు ప్రైవేటు స్కూల్ బస్సు ఎక్కించినప్పటి నుంచి సాయంత్రం ఇల్లు చేరేవరకు అమ్మ నాన్నల గుండెల్లో గుబులు రేగుతూనే ఉంటుంది.**

ఊరుకొండ మే 17 (మనం న్యూస్) : అసలు ఈ ప్రైవేట్ స్కూల్ బస్సు భద్రమేనా? అన్న ప్రశ్న ప్రతి ఇంట్లోను వినిపిస్తుంది. అక్షరాల ముక్కలు అబ్బాలని తమ పిల్లలు ప్రయోజకు కావాలని ఉన్నత శిఖరాలకు చేరాలని ప్రతి తల్లిదండ్రుల ఆరాటం. ఇందుకోసం రూపాయి రూపాయి కూడా పెట్టి

- మిగతా 2లో..



### ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసిత రైతులందరికీ

# న్యాయం చేస్తాం

### ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణం వల్ల భూములు కోల్పోయిన రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి నిర్వాసిత రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసిత రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు పాల్గొని రైతుల సమస్యలను విని, వారికి తగిన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.**

మహబూబ్ నగర్ జూన్ 17(మనం ప్రతినిధి) : ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోర్టు కేసులు తదితర కారణాల వల్ల పరిహారం పొందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటివరకు 90 నుంచి 95 శాతం నిర్వాసిత కుటుంబాలకు పరిహారం, పునరావాస ప్యాకేజీలు అందించామని, మిగిలిన అర్హుల సమస్యలను కూడా మానవతా దృక్పథంతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి కేసును మానవతా దృక్పథంతో పరిశీలించి అర్హులైన ప్రతి రైతుకు న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో

- మిగతా 2లో..

## రూ.2.80 కోట్ల అభివృద్ధి పనులను

# ప్రారంభించిన మంత్రి జూపల్లి

మొదటి పేజీ తరువాయి

భాగంగానే బస్సులతో పాటు పెట్రోల్ బంకులు వారు నడుపుకునే విధంగా ప్రభుత్వం మహిళలకు ప్రోత్సహిస్తూదని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. వీపనగండ్ల మండలంలో గతంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉండేదని, ఈ సమస్య నుండి రైతులకు గాని గ్రామాలలో విద్యుత్ దీపాలు వెలగడం కోసంమే, నాణ్యమైన విద్యుత్తును అందించడం కోసం సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే గోపాల్ దిన్నె గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ను రైతులకు అంకితం చేయడం జరిగిందని మంత్రి సృష్టం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మొదటి విడతలో ఇందిరమ్మ గృహాలు ఏవైతే ఇవ్వడం జరిగిందో వాటిని పూర్తి చేసుకునేటటువంటి లబ్ధిదారుల ఇండ్లను ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలు ఆరోగ్యపరంగా పెద్దపెద్ద కార్పోరేట్ హాస్పిటల్ పోకుండా స్థానికంగానే వారి ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరిచే విధంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో విలువైనటువంటి ఎక్సరేను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు వివరించారు. అదేవిధంగా కస్తూరిబా పాఠశాలలో అదనపు గదులు విద్యార్థినిలకు ఇబ్బందులు ఎక్కడ కూడా తలెత్తకుండా వచ్చినటువంటి నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం కూడా వీపనగండ్ల కస్తూర్బాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరాన్ని ప్రారంభించుకోడం నాకెంతో సంతోషంగా ఉందన్నారు. ఇంటర్నెట్ మొదటి సంవత్సరం కస్తూరిబాలో ఏర్పాటు చేయడం పట్ల చుట్టుపక్కల పరిసర గ్రామాల విద్యార్థినిలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కాలేజీలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ ఎం పి హెచ్ డబ్ల్యు కోర్సును ప్రవేశ పెట్టుకోవడం జరిగిందని, దానితోపాటు ఎంపీసీ కోర్సు కూడా ఏర్పాటు ఏర్పాటు అయినందున ఈ ప్రాంత బాలికల విద్యార్థులకు ఎంతో ప్రయోజనాత్మకంగా ఉంటుందన్నారు. బాలికలు సుదుర ప్రాంతాలకు వెళ్లకుండా వారికి దగ్గరి ప్రాంతాలలో విద్య అందుబాటులో ఉండే విధంగా విద్యను అందించడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వం దూరదృష్టం ఆలోచించి మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, విద్యుత్తు ఎస్ ఈ తిరుపతిరావు, డి ఈ శ్రీనివాసరావు, ఏఈ భగవంతు నాయక్, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ ఖాజా మైనేద్దీన్ తో పాటు నాగర్ కర్నూల్ పర్యాటక శాఖ అధికారి కల్వరాళ్ల నరసింహ, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ చైతన్య గౌడ్, వనపర్తి జిల్లా డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, డి ఆర్ డి ఎ అధికారి ఉమాదేవి, ఏపిఎం మద్దిలేటి, వనపర్తి డిపో మేనేజర్, గోపాల్దిన్నె సర్పంచ్ దొడ్ల కవిత, వీపనగండ్ల సర్పంచ్ మీసాల పార్వతమ్మ, రంగవరం సర్పంచ్ మీనిగా శివయ్య నాయుడు, కల్వరాళ్ల సర్పంచ్ రాముడు, తూముకుంట రామన్ గౌడు, వీపనగండ్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల నారాయణరెడ్డి, సమ్మిరెడ్డి, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు గోదాల బీరయ్య యాదవ్, గోపాల్దిన్నె మాజీ సర్పంచ్ బి బాల్ రెడ్డి, వెంకట రాజయ్య, తూముకుంట ఉపసర్పంచ్ రాంబాబు నాయుడు, రంగవరం రిటైర్డ్ విద్యుత్ అధికారి బిచ్చన్న తోపాటు విద్యుత్తు కాంట్రాక్టర్ ముంత శివయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసిత రైతులందరికీ న్యాయం చేస్తాం


మొదటి పేజీ తరువాయి

పలువురు నిర్వాసిత రైతులు గత ప్రభుత్వం తమకు సరైన పరిహారం చెల్లించలేదని, పరిహారం మొత్తాన్ని పెంచాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, అర్హులైన ప్రతి రైతు సమస్యను సమగ్రంగా పరిశీలించి పెండింగ్ పరిహారాలను విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఉదండాపూర్ రిజర్వాయర్ మిగిలిన పనులను పూర్తి చేసి, రానున్న ఏడాదిన్నర కాలంలో రిజర్వాయర్‌లో నీటిని నిల్వ చేసే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రాజెక్టు పూర్తికి రైతులు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం కల్పించి, అర్హులైన వారికి పరిహారం అందజేస్తామని తెలిపారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆర్ అండ్ ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు మాట్లాడుతూ, ఇటీవల సోమశిలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను మానవతా దృక్పథంతో పరిశీలించి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిహారం అందజేస్తామని తెలిపారు. నిర్వాసిత రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, పునరావాస కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, నిర్వాసిత రైతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె . ఎల్. బి హరిప్రియ, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వనపర్తి -పెబ్బేరు రోడ్డుపై కోర్టులో ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు

### వనపర్తి జిల్లా కోర్టులో పిఎల్ సి ఫైల్ చేసిన న్యాయవాది శ్రీనివాస్ గౌడ్

వనపర్తి జూన్ 17 (మనం ప్రతినిధి) : వనపర్తి జిల్లా కేంద్రం నుంచి పెబ్బేరు వెళ్లే రహదారి గుంతలు పడి రాకపోకలకు ఇబ్బంది కరంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని అయినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడతో వనపర్తి జిల్లా న్యాయస్థానంలో (పి ఎల్ సి ) ప్రి లిటిగేషన్ కేసును పెబ్బేరు మండలంకు చెందిన న్యాయవాది సురగౌని శ్రీనివాస్ గౌడ్ ఫైల్ చేసినట్లు తెలిపారు. కేసు నంబర్ పిఎల్ సి 7/26 ద్వారా సంబంధిత అధికారులకు కోర్టు ద్వారా నోటీసులు జారీ చేయడం జరిగిందని అందుకు సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు 15 రోజుల్లో సమాధానం ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే రహదారి జిల్లా కేంద్రంకు ప్రధాన రహదారి అయిన పెబ్బేరు వనపర్తి రోడ్డు నాచహల్లి నుంచి వనపర్తి వరకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికే చాలామంది ప్రమాదాల వల్ల చనిపోగా మరికొందరు గాయాల పాలైన వారు ఉన్నారని ఇట్టి విషయాన్ని కేసులో ప్రస్తావించినట్లు ఆయన గుర్తు చేశారు. నిత్యం ఈ రహదారి వెంట అధికారులు ప్రజాప్రతినిధులు ప్రయాణం చేస్తున్నారని అయినా ఎందుకు స్పందించడం లేదని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని లేకపోతే కోర్టు ద్వారా ప్రజల మద్దతుతో పోరాటం చేస్తామని హెచ్చరించారు.



# బస్సులు భద్రమేనా?

మొదటి పేజీ తరువాయి

అప్పులు చేసి మరి పెద్ద పెద్ద ప్రైవేటు స్కూల్లో సీట్లు కొనిపిస్తున్నారు.ప్రతి ఏటా జూన్ మాసం వచ్చిందంటే చాలు,పుస్తకాల సంచులు, కొత్త బట్టల ముచ్చట్లతో పాటు తల్లిదండ్రుల గుండెల్లో ఒకటే అలజడి.అదే మన ఎక్కే బస్సులు భద్రమే?నా ప్రైవేట్ స్కూళ్లకు పంపించాలన్న గుండెల్లో భయమేనా? పొద్దున్నే ఆరు గంటలకు అలారం మోగకముందే తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరిగెడతాయి.పిల్లలని తయారుచేసి మధ్యాహ్నం భోజనం పెట్టి క్షేమంగా ప్రశాంతమైన వాతావరణంలో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షిస్తుంటారు సగటు తల్లిదండ్రులు.తక్కువ జీతానికి దొరికే డ్రైవర్లను పెట్టుకోవడం.వాళ్లకు కంటి నిండా నిద్ర లేకపోవడం పెద్ద శాపంగా మారుతుందా? సెల్ఫోన్ డ్రైవింగ్ మితిమీరిన వేగంతో ముక్కుపచ్చలారని పిల్లలు ప్రాణాలకు భద్రమేనా? పిల్లల చదువు ఎంత ముఖ్యమో వారి ప్రాణాల రక్షణ కూడా అంతే ముఖ్యం.స్కూల్ యాజమాన్యాల లాభాల వేటను పక్కనపెట్టి,బస్సుల ఫిట్నెస్ సరిగ్గా చూసుకోవాలని,ప్రభుత్వ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేయకుండా కఠినంగా వ్యవహరించాలని,అప్పుడే తల్లిదండ్రుల గుండెల్లో గుబులు తగ్గి క్షేమంగా ఇల్లు చేరేవరకు అదో పెద్ద సస్పెన్షన్ సినిమానే! టెన్షన్,టెన్షన్,నిత్యం ఒక్కటే ఆందోళన.డ్రైవర్లు రోడ్లపై బస్సులను నడిపే తీరు చూస్తే ప్రాణాలకు భద్రమేనా సమయానికి వెళ్లాలనే ఆరాటంలో స్పీడు బ్రేకర్లను కూడా లెక్కచేయకుండా బస్సులను పల్లెటూళ్లలోలో ఎగిరేస్తుంటారు.ఎండకు ఎండి వానకు తడిసి,తుప్పు పట్టిన బస్సులను రంగులు మార్చి రోడ్లమీద కీ తెస్తుంటారు,ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు.బ్రేకులు పడకపోవడం,టైర్లు అరిగిపోవడం,లాంటి సమస్యలతో పేపర్లలో చూసినప్పుడు తల్లిదండ్రుల కడుపులో కలవడం మొదలవుతుంది.పరిమితికి పిల్లలను మించి బస్సుల్లో కుక్కడం,మరో పెద్ద తలనొప్పి.మూడు సీట్లు జాగాల్లో నలుగురు ఐదుగురిని కూర్చోబెట్టి ఉక్కిరిబిక్కిరి చేస్తుంటారు.ఫీజులపై ఉన్న శ్రద్ధ.బస్సుల నిర్వహణలో కూడా ఉండాలన్నదే తల్లిదండ్రుల వైఖరి.పిల్లల క్షేమంపై ప్రత్యేకమైన శ్రద్ధ భద్రతపై ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు ఉండటం అనేది బహిరంగ రహస్యమే? డ్రైవర్లకు సరైన శిక్షణ ఉందా?వారి ప్రవర్తన బాగుందా?అనే విషయాలను పట్టించుకోవాలని.అటెండర్లు ఉన్నారా? స్కూల్ బస్సు కదిలింది అంటే అది క్షేమంగా వెళుతుందా? అని బాధ్యతను పూర్తిగా దేవుడికి వదిలేస్తున్న పరిస్థితి కనిపించొద్దని సగటు తల్లిదండ్రులు ఆకాంక్షిస్తున్నారు.పిల్లల చదువు ఎంత ముఖ్యమో వారి ప్రాణాలు రక్షణ అంతే ముఖ్యం.స్కూలు యాజమాన్యాలు లాభాల వేటను పక్కనపెట్టి,బస్సుల ఫిట్నెస్ చూసుకోవాలని.డ్రైవర్ల ప్రవర్తన నిత్యం నిఘాలో గమనిస్తూ ఉండాలని,ప్రభుత్వ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేయకుండా,కఠినంగా వ్యవహరించాలని అప్పుడే తల్లిదండ్రుల గుండెల్లో గుబులు తగ్గి ప్రశాంతత నేర్చుకురుతుంది.పిల్లలు మన ఇంటి దీపాలు వారి నవ్వులే మన సంపద.ప్రైవేటు స్కూల్లో ఆడంబరాల్ల కంటే పిల్లల క్షేమమే మనకు ముఖ్యం.బడి బస్సుల భద్రత పై యాజమాన్యాలు,రవాణా శాఖ అధికారులు కళ్ళు తెరిచి కఠినంగా వ్యవహరించాలని,అప్పుడే తల్లిదండ్రుల గుండెల్లో భయం పోయి పిల్లలను సంతోషంగా బడికి వెళ్తారు.చదువుల తల్లి ఒడికి చేరే పిల్లలు సురక్షితంగా ఇంటికి చేరాలి అనే నినాదంతో ప్రతి ఒక్కరి ఆకాంక్షని తల్లిదండ్రులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.



## కలకొండ రమేష్ చంద్రకు మాజీ మంత్రి సన్మానం

వనపర్తి జూన్ 17 (మనం ప్రతినిధి) వనపర్తి జిల్లాకు చెందిన ప్రముఖ వ్యాపారి ఆర్ సి జ్యువెలర్స్ అధినేత కలకొండ రమేష్ చంద్ర ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన ఆయనను మాజీ మంత్రి అభినందించారు. బుధవారం రమేష్ చంద్ర ఇంటికి వెళ్లి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, చిట్యాల రాము, నరసింహ, ఎల్. అశోక్, సాయి ప్రసాద్, మంజుల, గట్టు శశి, వై.వెంకటేష్, బెల్లం రాజు, బద్రి, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పుస్తకాలతో ఉజ్వల భవిత

**ప్రభుత్వ విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరాలి**

**అంజనగిరి ప్రాథమిక పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాల పంపిణీ**

**విద్యార్థుల అభ్యున్నతికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది**

ప్రధానోపాధ్యాయురాలు కె. అంజనమ్మ



వనపర్తి, జూన్ 17 (మనం న్యూస్ ): గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడుతున్నాయనివాటిని సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అంజనగిరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. అంజనమ్మ సూచించారు. వనపర్తి మండలం అంజనగిరి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శాంతమ్మ, ఉపసర్పంచ్ రాజు, గ్రామ కార్యదర్శి హరిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారి చేతుల మీదుగా విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలను అందజేశారు. విద్యార్థులు కొత్త పుస్తకాలను అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతమ్మ మాట్లాడుతూ విద్యే సమాజ అభివృద్ధికి పునాది అని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం, ఇతర విద్యా సదు-పాయాలు విద్యార్థుల చదువుకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి తమ కుటుంబాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయురాలు కె. అంజనమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం వంటి సదుపాయాలు విద్యార్థుల విద్యాభ్యాసాన్ని మరింత సులభతరం చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా నేర్చుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి భారతదేశ నిర్మాతలని పేర్కొన్న ఆమె, చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడి చదివే అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. విద్య ద్వారానే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగితే జీవితంలో తప్పకుండా విజయం సాధించగలరని ఆమె అన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు సహకరించాలని ఉపాధ్యాయులు కోరారు. విద్యార్థుల హాజరు శాతం పెంచడంతో పాటు వారి విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మమతారాణి, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ టాపర్స్ కు మాజీమంత్రి సన్మానం

వనపర్తి జూన్ 17 (మనం ప్రతినిధి) ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో సత్తా చాటిన స్కాలర్స్ కళాశాల విద్యార్థినీలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. బుధవారం తన నివాసంలో చావభవ్యశ్రీ బీపీసీ 438 మొదటి సంవత్సరం, డి. పల్లవి బి పి సి 437 మొదటి సంవత్సరం విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మూడు, నాలుగు ర్యాంకులు సాధించారని కళాశాల అధ్యాపక బృందం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారికి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. విద్యార్థినిలు పట్టుదలతో మరింత చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో వాకిటి శ్రీధర్ నందిమల్ల అశోక్ తిరుమల ప్రేమ్ నాథ్ రెడ్డి నరసింహ చిట్యాల రాము, అలీమ్ ఆర్. చంద్రశేఖర్ సేనాపతి నిరంజన్ వంశీ యాది తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఉర్దూ ఘర్ షాదీఖానను వినియోగంలోకి తెస్తాం

**కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్**

**నిధుల మంజూరుపై ఉర్దూఘర్ షాదీఖానా పరిశీలన**



కల్వకుర్తి జూన్17(మనం న్యూస్) : కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఉర్దూ ఘర్ షాధీఖానను త్వరతగతిన వినియోగం లోకి తెస్తామని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని ఉర్దూఘర్ షాదీఖానా మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు కావడంతో బుధవారం మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు షేక్ ఏజాస్,నాజియా మక్బూల్ లతో కలిసి ఉర్దూఘర్ షాధీఖానను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉర్దూ ఘర్ షాధీఖాన మరమత్తులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉర్దూఘర్ షాదీఖానను మరమత్తులు చేయించి ప్రజల అవసరాల కోసం వినియోగంలోకి తెచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ షేక్ మహమూద్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ నాగర్ కర్నూల్ జిల్లా చైర్మెన్ యాహియాఖాన్, నాయకులు భాస్కర్ రెడ్డి,వహీద్,సోఫీ, రెహానాబేగం, మంజూర్, శివ, అవేజ్, వెంకటేష్ పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి నిధులు మంజూరు

**9 కోట్ల 12 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం**

**ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి జూన్ 17 (మనం ప్రతినిధి) వనపర్తి నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది కోట్ల 12 లక్షలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే మేఘ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నిధులతో గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, విలేజ్ ఆర్గనైజేషన్, వ్యవసాయ గిడ్డంగులు, మహిళా శక్తి భవనం, వర్క్ షెడ్లు భవనాల నిర్మాణాల కోసం నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు.



# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఏదులలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం**

ఉమ్మడి గోపాలపేట , జూన్ 17 మనం న్యూస్ : పేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ఫలితాలు గ్రామీణ ప్రాంతాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఏదుల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు సంగనమోని వెంకటమ్మ (భర్త రాములు) ఆహ్వానం మేరకు మండల కాంగ్రెస్ నాయకులు కార్యక్రమంలో పాల్గొని గృహప్రవేశ వేడుకలను శుభాకాంక్షల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు సంగనమోని వెంకటమ్మ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల ఇందిరమ్మ గృహ పథకం ద్వారా నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు. పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని గృహాలు మంజూరు చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి, అలాగే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ గృహ పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు శాశ్వత నివాస వసతి కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి, గోపాల్‌పేట మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు జానకిరామ్ యాదవ్, ఏదుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ యాదవ్, వార్డు సభ్యుడు రాము యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, రామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, పెద్ద వెంకటయ్య, జి. ఉషన్, మద్దిలేటి, మునేష్, బీచుపల్లి, వెంకటస్వామి, కురుమయ్య, శివుడు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## లారీ డ్రైవర్ అల్లాజికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం

### లారీ డ్రైవర్స్,ఓనర్స్ చారకొండ ఆధ్వర్యంలో

చారకొండ,జూన్17(మనం న్యూస్) : చారకొండ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ అల్లాజి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.అల్లాజి మరణించడంతో తోటి లారీ డ్రైవర్,ఓనర్స్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించారు.బుధవారం చారకొండ లారీ డ్రైవర్,ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ,63000/-వేలు వసూలు చేయడం జరిగింది.అందులో కేశమోని మధు 10వేలు, క్వింటాల్ బియ్యం,కావలసిన వంట సామాగ్రి పంపించడం జరిగింది.అదేవిధంగా బోయినపల్లి నరేష్ 7,500,కాగుల కోటయ్య 5వేలు. మార్వాడి షాప్ లో తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి తోటి లారీ డ్రైవర్లు ఆపదలో ఉన్న అల్లాజి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి,వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.



## కురుమూర్తి యాదవ్ కు మాజీ మంత్రి పరామర్శ

వనపర్తి జూన్ 17 (మనం ప్రతినిధి) : వనపర్తి జిల్లా గొర్రెల కాపరుల సంఘం మాజీ అధ్యక్షులు పెండెం కురుమూర్తి యాదవ్ ను మాజీమంత్రి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. కంటి ఆపరేషన్ చేయించుకుని రాజనగరం లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను బుధవారం నిరంజన్ రెడ్డి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సతీష్ కుమార్ రెడ్డి, నాగన్న యాదవ్, మన్యం యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, చిట్యాల రాము, విజయ్, శ్రీనివాస యాదవ్, సుధాకరాచారి, బాల చంద్రయ్య, రామచంద్రయ్య, యాదమ్మ, సత్యనారాయణ, బుచ్చిబాబు, కాటమోని బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో తప్పు వివరాలు ఇస్తే శిక్ష తప్పదు

### జూన్ 25 నుంచి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రారంభం

**నిబంధనలు పాటించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి, జూన్ 17 (మనం న్యూస్) : ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు, సవరణల విషయంలో ఎన్నికల చట్టంలోని నిబంధనలను ప్రతి ఓటరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్లు 17, 18, 31 ప్రకారం అమలులో ఉన్న నిబంధనలను ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వివరించారు. కలెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం, ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ నియోజకవర్గాల్లో ఓటరుగా నమోదు కావడానికి అవకాశం లేదని సెక్షన్-17 స్పష్టం చేస్తోంది. అలాగే ఒకే నియోజకవర్గంలో ఒకటి కంటే ఎక్కువసార్లు ఓటరుగా నమోదు కావడం కూడా చట్టవిరుద్ధమని సెక్షన్-18 పేర్కొంటుంది. ఓటరు జాబితా తయారీ, సవరణ లేదా పేర్ల చేర్పు, తొలగింపు ప్రక్రియలో ఎవరైనా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం అందించినా, అసత్య ప్రకటనలు చేసినా లేదా తప్పు ధృవీకరణ పత్రాలు సమర్పించినా ప్రజా ప్రాతినిధ్య చట్టం-1950లోని సెక్షన్-31 ప్రకారం ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఓటరు చురుకుగా పాల్గొనాలని కలెక్టర్ కోరారు. బూత్ లెవల్ అధికారులు అందజేసే దరఖాస్తు ఫారాలను జాగ్రత్తగా పూరించి సమర్పించాలని సూచించారు. ఓటరు వివరాలు నమోదు చేసే సమయంలో పొరపాట్లు లేకుండా, సరైన సమాచారాన్ని మాత్రమే అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు భవిష్యత్తు

**సర్పంచ్ సురేష్ నాయక్**

**శేరీ అప్పారెడ్డిపల్లి లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ**



చారకొండ,జూన్17(మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ సురేష్ నాయక్ అన్నారు.చారకొండ మండలం శేరీ అప్పారెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ సురేష్ నాయక్,ఉప సర్పంచ్ కల్పన ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా అందించినందుకు పాఠశాలలు ప్రారంభం దశలోని పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది.అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ పంపిణీ చేసే ప్రక్రియలో ముందుకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు అర్హత గల ఉన్నతమైన ఉపాధ్యాయులచే బోధన అందిస్తూ, విద్యార్థులు పై చదువులు చదివేందుకు సాంకేతిక పరమైన కోచింగులు సూచనలు,సలహాలు ఇస్తూ ప్రభుత్వ బడులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు తెలియపరిచారు.కనుక గ్రామ ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడులోనే చేర్పించాలని ప్రైవేటు పాఠశాలలో ఫీజుల భారంతో విద్యార్థులను హింసిస్తూ తల్లిదండ్రులను అప్పుల పాలు చేయడం తప్ప ఒరిగింది ఏమీ లేదని తల్లిదండ్రులకు సలహాలిస్తూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క యువతీ యువకులు, తల్లిదండ్రులు ముందుకు రావాలని కోరారు.కార్యక్రమంలో అంగన్వా డి ఉపాధ్యాయురాలు అంజనమ్మ,కల్పన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ,ఆయా పోస్టులకు దరఖాస్తులు స్వీకరణ

**ఎంఈఓ ఝాన్సీ రాణి**



చారకొండ,జూన్17(మనం న్యూస్) : చారకొండ మండలం నందు రెండు ప్రాథమిక పాఠశాలలు (ఎంపీపీ ఎస్ చారకొండ,ఎంపీపీ ఎస్ జూపల్లి) ప్రీ ప్రైమరీ తరగతులకు ఆయా,ఇన్స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఎంఈఓ ఝాన్సీ రాణి తెలిపారు.బుధవారం ఆమె పత్రిక ప్రకటనలో తెలుపుతూ గతంలో ఉద్యోగ పోస్టులకు పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగింది కానీ చిన్న మార్పు జరిగిందని,ప్రస్తుతము ఆయా,ఇన్స్ట్రక్టర్ పోస్టులకు గతంలో కేటాయించిన రోస్టర్ (రిజర్వేషన్ లేకుండా)కాకుండా అందరికీ దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని,విద్యార్హతలు స్థానికత ఆధారంగా ఎంపిక చేయబడుతుంది. కనుక ఆసక్తి గలవారు ఎంపీపీ ఎస్ జూపల్లి పాఠశాల కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు.ఇట్టి దరఖాస్తులను 20.6.2026 సాయంత్రం 5గంటల వరకు ఎం ఆర్ సి కార్యాలయం చారకొండ నందు సమర్పించాలని తెలిపారు.

## భూములు కోల్పోతే బతుకుదెరువు కష్టమే

**బుద్ధారం రిజర్వాయర్ భూ సేకరణపై రైతుల ఆవేదన**

**అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదిస్తాం**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి**




వనపర్తి, జూన్ 17 (మనం న్యూస్) : బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్ నిర్మాణం కోసం చేపట్టనున్న భూ సేకరణలో తమ భూములు కోల్పోతే జీవనాధారం దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన జిల్లాస్థాయి చర్చల కమిటీ సమావేశం జరిగింది. రిజర్వాయర్ పరిధిలోని 101 ఎకరాల భూములకు సంబంధించిన రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో రైతులు తమ అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రిజర్వాయర్ కోసం సేకరించనున్న 101 ఎకరాల భూములు 200 మందికి పైగా చిన్న, సన్నకారు రైతులకు చెందినవని తెలిపారు. తాము పూర్తిగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నామని, భూములు కోల్పోతే ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు. ప్రభుత్వం నిర్ణయించిన ఎకరానికి రూ. 12.50 లక్షల పరిహారం సరిపోదని, మార్కెట్ విలువకు అనుగుణంగా అధిక నష్టపరిహారం అందించాలని కోరారు. అలాగే భూములు కోల్పోయే కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ భూ సేకరణ వల్ల ప్రభావితమయ్యే రైతుల అభిప్రాయాలను తెలుసుకోవడానికే సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆయా ప్రాంతాల మార్కెట్ రేట్లను పరిగణనలోకి తీసుకుని పరిహారం నిర్ణయిస్తుందని చెప్పారు. వాస్తవ పరిస్థితులను ఆధారంగా చేసుకుని రైతులు తమ డిమాండ్లను తెలియజేయాలని సూచించారు. రైతుల అభిప్రాయాలు, విన్నపాలను ప్రభుత్వానికి నివేదించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భూములు కోల్పోయే అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచ్ శేఖర్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో బీఎల్‌ఏ-2లు చురుకుగా పనిచేయాలి

**జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలి**

**బిజెపి జోనల్ ఇంచార్జ్ అహన్య రాజు**



వనపర్తి, జూన్ 17 (మనం న్యూస్) : ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బీఎల్‌ఏ-2లు (బూత్ లెవల్ ఏజెంట్లు) చురుకుగా పాల్గొని ఓటరు జాబితా పరిశీలన ప్రక్రియలో తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని ఎస్ఐఆర్ జోనల్ ఇన్‌చార్జి, బీజేపీ ఇంటలెక్చువల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ అహన్య రాజు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా బీజేపీ కార్యాలయంలో బుధవారం జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణపై జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అహన్య రాజు మాట్లాడుతూ, జూన్ 25 నుంచి ప్రారంభమయ్యే ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఎన్యూమరేటర్లు రోజుకు సుమారు 20 ఇళ్లను సందర్శించి వివరాలు సేకరిస్తారని తెలిపారు. ఆ సమయంలో బీఎల్‌ఏ-2లు కూడా వారితో కలిసి ఉండి అర్హత లేని ఓట్లు, డబుల్ ఓట్లు, ఇతర అక్రమ నమోదులను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ అనేది కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం కాదని, ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్దిష్ట వ్యవధిలో నిర్వహించే సాధారణ ప్రక్రియ అని పేర్కొన్నారు. దేశంలో జన్మించిన ప్రతి అర్హత కలిగిన పౌరుడికి ఓటరుగా నమోదు కావడానికి హక్కు ఉందని, అయితే అక్రమంగా చొరబడిన వలసదారులు లేదా అనర్హులు ఓటరు జాబితాలో చేరకుండా చర్యలు తీసుకోవడం ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశమని వివరించారు. జూన్ 25 నుంచి సెప్టెంబర్ 30 వరకు నిర్వహించే సవరణ ప్రక్రియలో డబుల్ ఓట్లు, మరణించిన వారి పేర్లు, అర్హత లేని నమోదులను తొలగించి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను ప్రకటించే అవకాశం ఉందన్నారు. పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేయాలని కోరారు. కార్యశాలలో జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, బి. శ్రీశైలం, మాజీ జడ్పీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి, ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన, జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ అడ్వకేట్ విజయభాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ మోర్చాల జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాల శాంతి గూడెంలో అక్షరాభ్యాసం

చారకొండ,జూన్17(మనం న్యూస్) : చారకొండ మండలం శాంతి గూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ తన్నీరు శిరీష రామకృష్ణ,ఉప సర్పంచ్ అనిశెట్టి నాగేంద్ర లు పాల్గొన్నారు. ప్రధాన ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో సర్పంచ్,ఉపసర్పంచ్ విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్య సంవత్సరం గాను 10మంది విద్యార్థులు నూతనంగా అడ్మిషన్లు తీసుకోవడం జరిగిందని,విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా బాధ్యత తీసుకుంటామని వారు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ చిన్నారులకు ఉచిత యూనిఫార్మ్స్ పంపిణీ

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేశ్వర్లు**

ఉప్పునుంతల, జూన్ 17 (మనం న్యూస్) : మండలంలోని కంసానిపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో చదువుకుంటున్న చిన్నారులకు బుధవారం గ్రామ సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఉచిత యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు. చిన్నారుల్లో విద్యాపట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు వారి మేధో వికాసానికి తోడ్పడే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలను పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చీమర్ల లలిత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి చిన్నారిని అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేలా తల్లిదండ్రులు చొరవ చూపాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు ప్రాథమిక విద్యతో పాటు పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు, వివిధ సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి చిన్నారికి అందేలా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని, ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. పుస్తకాల పంపిణీ సందర్భంగా చిన్నారులు ఆనందం వ్యక్తం చేయగా, తల్లిదండ్రులు ప్రభుత్వానికి మరియు గ్రామ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోల జితేందర్, ఉపాధ్యాయురాలు కట్ట నర్మద, ఐసీడీఎస్ సూపర్వైజర్ పావని, అంగన్‌వాడీ సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పరిశోధనల ఫలితాలు సమాజానికి అందాలి

**ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్**

**అరుదైన భూ మూలకాలతో డోప్ చేసిన జింక్ ఫెరైట్లపై బేగరి ఉదయ్ కుమార్ పీహెచ్.డి. పూర్తి**



మహబూబ్‌నగర్, 17జూన్, (మనం న్యూస్) : విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధనలు సమాజ అవసరాలకు అనుగుణంగా ఉండి ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడాలని పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ అన్నారు. పరిశోధనల ద్వారా వెలువడే ఫలితాలు కేవలం గ్రంథాల్లోనే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే విధంగా ఆచరణలోకి రావాలని ఆయన సూచించారు. బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో యూనివర్సిటీ పీజీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థి బేగరి ఉదయ్ కుమార్ తన పీహెచ్.డి. పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ కి పరిశోధన సారాంశ గ్రంథాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి పరిశోధక విద్యార్థిని అభినందించి, పరిశోధనలోని ముఖ్యాంశాలను తెలుసుకున్నారు. బేగరి ఉదయ్ కుమార్, యూనివర్సిటీ పీజీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె. ప్రవీణ పర్యవేక్షణలో "సింథేసిస్ , క్యారెక్టరైజేషన్ , డైఎలక్ట్రిక్ అండ్ మాగ్నెటిక్ ప్రాపర్టీస్ ఆఫ్ రారే ఎర్త్ డాప్డ్ జింక్ ఫెర్రైట్స్ " అనే అంశంపై పరిశోధన నిర్వహించారు. ఈ పరిశోధనలో యూరోపియం , ఎర్బియం ( వంటి అరుదైన భూ మూలకాలను జింక్ ఫెరైట్లలో డోప్ చేయడం ద్వారా వాటి నిర్మాణ, అయస్కాంత, విద్యుత్, ఆప్టికల్ మరియు సూక్ష్మజీవ నిరోధక లక్షణాల్లో కలిగే మార్పులను విశ్లేషించారు. సహ-అవక్షేపణ పద్ధతిలో తయారు చేసిన నానో ఫెరైట్ నమూనాలపై ఎక్స్-రే డిఫ్రాక్షన్ , ఫీల్డ్ ఎమిషన్ స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోపీ , ఎనర్జీ డిస్పర్సివ్ ఎక్స్-రే విశ్లేషణ , ఫోరియర్ ట్రాన్స్‌ఫార్మ్ ఇన్‌ఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ , యూవీ-విజిబుల్ స్పెక్ట్రోస్కోపీ, డైఎలక్ట్రిక్ మరియు అయస్కాంత లక్షణాలపై విస్తృత అధ్యయనాలు చేపట్టారు. ఈ పరిశోధన ద్వారా అరుదైన భూ మూలకాల డోపింగ్ వల్ల జింక్ ఫెరైట్ల భౌతిక, రసాయన లక్షణాలను సమర్థవంతంగా నియంత్రించ వచ్చని నిరూపితమైంది. అలాగే యూరోపియం, ఎర్బియం డోప్ చేసిన నమూనాలు గ్రామ్-పాజిటివ్ మరియు గ్రామ్-నెగటివ్ బ్యాక్టీరియాలపై మెరుగైన సూక్ష్మజీవ నిరోధక లక్షణాలను ప్రదర్శించినట్లు అధ్యయనంలో గుర్తించారు. భవిష్యత్తులో ఈ పరిశోధన ద్వారా అభివృద్ధి చేసిన పదార్థాలను నీటి శుద్ధి, పర్యావరణ కాలుష్య నివారణ, పారిశ్రామిక వ్యర్థాల శుద్ధి మరియు ఆరోగ్య సంబంధిత అనువర్తనాల్లో ఉపయోగించే అవకాశాలు ఉన్నాయని పరిశోధకుడు తెలిపారు. ఈ పరిశోధన ఫలితాలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో ప్రదర్శించబడటంతో పాటు ప్రముఖ అంతర్జాతీయ శాస్త్రీయ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ పాలమూరు విశ్వవిద్యాలయంలో పరిశోధనా సంస్కృతి మరింత బలోపేతం అవుతోందని, అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థులు నాణ్యమైన పరిశోధనల ద్వారా విశ్వవిద్యాలయ ఖ్యాతిని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెంచుతున్నారని పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి దోహదపడే పరిశోధనలకు విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థి బేగరి ఉదయ్ కుమార్‌ను, పరిశోధన పర్యవేక్షకులు డా. కె. ప్రవీణను ఉపకులపతి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహబూబ్‌నగర్‌లో జూన్ 19న పీఐబీ 'వార్తాలాప్' మీడియా వర్క్‌షాప్

మహబూబ్ నగర్ , 17జూన్, (మనం న్యూస్) : కేంద్ర ప్రభుత్వం గత 12 సంవత్సరాల పాలనా కాలంలో అమలు చేసిన ముఖ్యమైన పథకాల గురించి, అలాగే పాత్రికేయ వృత్తిలో కృత్రిమ మేధ వినియోగం వంటి అంశాలపై నిపుణుల ఆధ్వర్యంలో పాత్రికేయులకు అవగాహన కల్పించాలన్న ముఖ్యోద్దేశంతో- భారత ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖకు చెందిన పత్రికా సమాచార కేంద్రం (పీఐబీ)- హైదరాబాద్- ఆధ్వర్యంలో "వార్తాలాప్ - మీడియా వర్క్‌షాప్" కార్యక్రమాన్నీ, కృత్రిమ మేధపై ఒక ప్రత్యేక సదస్సునీ నిర్వహిస్తున్నారు. వార్తాలాప్ - మీడియా వర్క్‌షాప్ జూన్ 19, 2026 శుక్రవారం ఉదయం 10 గంటలకు మహబూబ్‌నగర్‌లోని హిమాలయ బ్యాంక్వెట్ హాల్‌లో జరగనుంది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకి చెందిన పాత్రికేయులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పీఐబీ-హైదరాబాద్ ఏడీజీ శృతి పాటిల్ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు వి. గాయత్రి మీడియా, కమ్యూనికేషన్ అధికారి, పీఐబీ, హైదరాబాద్ సెల్: 90525 65123 సంప్రదించాలని తెలిపారు



## దేవదారికుంటలో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

ఉప్పునుంతల, జూన్ 17 (మనం న్యూస్) : మండల పరిధిలోని దేవదారికుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా పాఠశాలలో చేరిన చిన్నారులకు బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యారంభానికి ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు తొలి అక్షరాలను దిద్దుతూ తమ విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మంగమ్మ రతన్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు ఆశీర్వాదాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో అక్షరాభ్యాసం ఎంతో ముఖ్యమైన ఘట్టమని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు పలకలు, పుస్తకాలపై "ఓం", "అ", "శ్రీ" వంటి అక్షరాలను రాయించి విద్యారంభం చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య ప్రాముఖ్యతను వివరించి, పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు, విద్యా కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారుల అక్షరాభ్యాసాన్ని ఆసక్తిగా వీక్షించారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు సహకరించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలి**

**తాడూరులో బడిబాట కార్యక్రమంలో**

**కాంప్లెక్స్ హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి పిలుపు**

ఉప్పునుంతల, జూన్ 17 (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని, బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం, రాజస్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని తాడూరు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన "బడిబాట" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల వరకు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న కొంతమంది విద్యార్థులు తాడూరు ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశాలు పొందగా, వారికి అడ్మిషన్లు కల్పించి ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి అనేక సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను విద్యతో పాటు క్రమశిక్షణ, విలువలు, సామాజిక బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. తాడూరు పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అంకితభావంతో బోధన అందిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, బోధనా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని, విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యాసంస్థలపై విశ్వాసం ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేల ఎల్లయ్య, ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి, తిరుపతయ్య యాదవ్, మాజీ సర్పంచ్ అలివేల కృష్ణయ్య, చంద్రయ్య, శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మొహరం వేడుకల కోసం పీర్ల చావిడి నిర్మాణానికి సర్పంచ్ ఆర్థిక సహాయం



ఉప్పునుంతల, జూన్ 17 (మనం న్యూస్): మండలంలోని వెల్టూరు గ్రామంలో మొహరం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్మిస్తున్న నూతన పీర్ల చావిడి కోసం గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్ ఆర్థిక సహాయం అందజేశారు. కుల, మతాలకు అతీతంగా గ్రామ ప్రజలంతా ఐక్యతతో జరుపుకునే మొహరం పండుగ ఏర్పాట్లలో భాగంగా ఆయన తన వంతు సహకారాన్ని అందించడం గ్రామస్తుల ప్రశంసలను పొందుతోంది. ఈ సందర్భంగా సర్పంచ్ చింతోజు వెంకటేష్ మాట్లాడుతూ, మొహరం పండుగ అనేది సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలిచే వేడుక అని అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా పండుగను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పీర్ల చావిడి నిర్మాణం ద్వారా మొహరం కార్యక్రమాలు మరింత సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ మొహరం వేడుకలను విజయవంతం చేయడానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో తాను ఎల్లప్పుడూ ముందుంటానని, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానని స్పష్టం చేశారు. సర్పంచ్ అందించిన ఆర్థిక సహాయంపై మైనార్టీ సోదరులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి సహాయం చేయడం ఆయన సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తోందని కొనియాడారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధి, ప్రజా సేవా కార్యక్రమాల్లో ఇదే విధంగా ముందుండాలని ఆకాంక్షిస్తూ సర్పంచ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్‌తో పాటు ఉప సర్పంచ్ ఉప్పరి మల్లేష్, వార్డు సభ్యులు పుట్ట మల్లయ్య, సుంకరి మౌనిక నాగరాజు, గ్రామస్తులు పద్మనాభ రెడ్డి, జనార్దన్ రెడ్డి, జానయ్య, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సర్వేశ్వర్, మైనార్టీ సోదరులు ఆజిమొద్దీన్, కరీం, నాగూర్ పాషా, నీలి, అబ్బు, గౌస్ రాములు, నీరంజన్, సయ్యద్, బాబా, షకీల్, తరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు. మొహరం వేడుకలు గ్రామంలో ఐక్యత, సామరస్య వాతావరణంలో విజయవంతంగా జరగాలని పాల్గొన్నవారు ఆకాంక్షించారు.

## విద్యార్థుల సౌకర్యం కోసం బెంచీల విరాళం

**వెల్టూరు ప్రాథమిక పాఠశాలకు**

**హెచ్‌ఎం ఆంజనేయులు, పీఈటీ రమేష్**

**సేవలు అభినందనీయం**



ఉప్పునుంతల, జూన్ 17 (మనం న్యూస్): మండలంలోని వెల్టూరు ప్రాథమిక పాఠశాలలో 4, 5వ తరగతి విద్యార్థుల కోసం బెంచీలను అందజేసిన వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఆంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్‌ల సేవలు అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు కొనియాడారు. విద్యార్థులు సౌకర్యవంతంగా కూర్చొని విద్యాభ్యాసం కొనసాగించేందుకు అవసరమైన బెంచీలను అందించడం ద్వారా విద్యా వాతావరణం మరింత మెరుగుపడిందని వారు తెలిపారు. చిన్నారుల విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తూ, వారి అవసరాలను గుర్తించి ముందుకు రావడం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బెంచీలను అందజేసిన ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆంజనేయులు, పీఈటీ రమేష్‌లకు పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణం లో చదువుకునే అవకాశం కల్పించిన వారి సహకారం చిరస్మరణీయమని అన్నారు. కపిలవాయి విష్ణుమూర్తితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా ఈ సేవలను అభినందిస్తూ, విద్యార్థుల పట్ల అంకితభావంతో వ్యవహరించిన ఆంజనేయులు, రమేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యా రంగ అభివృద్ధికి ఇలాంటి సహకారాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని వారు పేర్కొన్నారు.

## కనిమెట్టలో అభివృద్ధి పనులపై ఆకస్మిక తనిఖీ

**డ్రైనేజీ నిర్మాణ నాణ్యత, రికార్డుల పరిశీలన**

**రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రవీందర్**

కొత్తకోట, జూన్ 17 (మనం న్యూస్ ) : మండలంలోని కనిమెట్ట గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.3 లక్షల వ్యయంతో నిర్మించిన డ్రైనేజీ పనులను పరిశీలించి, పనుల నాణ్యత, నిర్మాణ ప్రమాణాలు, విస్తీర్ణాన్ని పరిశోధించారు. డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన అంచనా ప్రతులు, కొలత పుస్తకాలు, బిల్లుల చెల్లింపు విధానం, ఇతర రికార్డులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా నిధులతో చేపట్టిన పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని సూచించినట్లు సమాచారం. ఈ తనిఖీలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) యాదయ్య, డిప్యూటీ సీఈవో రామేశ్వర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రఘునాథరెడ్డి, ఎంపీడీవో వినీత్, ఎంపీఓ సుదర్శన్, సూపరింటెండెంట్ రాములు పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ రామచంద్ర యాదవ్, మాజీ సర్పంచ్ పరమేష్, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.



# మిడ్జిల్ మండల అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

## మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేయాలి : ఎమ్మెల్యే




మహబూబ్ నగర్, 17జూన్, (మనం న్యూస్): మిడ్జిల్ మండల సమగ్రాభివృద్ధికి అవసరమైన పనులపై శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేసి, సమయబద్ధంగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డితో కలిసి ఆమె వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సాగునీటి, పంచాయతీరాజ్, రోడ్లు-భవనాలు, విద్య, వైద్య ఆరోగ్య, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ తదితర శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి ప్రతిపాదనలను సమావేశంలో వివరించారు. ప్రతిపాదిత పనులకు అవసరమైన భూముల లభ్యత, సాధ్యాసాధ్యాలపై కూడా చర్చించారు. కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామాల్లో చెక్‌డ్యాంలు, వంతెనలు, రహదారులు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, అభివృద్ధికి సంబంధించిన ప్రస్తుత, కొత్త ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. మిడ్జిల్ మండల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అలాగే, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో మిడ్జిల్‌లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి. ఆర్. డి.ఓ) అధికారులను కోరారు. దీనికి అవసరమైన ప్రభుత్వ భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతిపాదిత సోలార్ పార్క్‌కు ఏర్పాటుకుఅవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించాలని మిడ్జిల్ తహసీల్దార్‌కు కలెక్టర్ ఆదేశించారు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి మిడ్జిల్ మండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని, ఇందుకోసం అవసరమైన నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారుల ను ఆదేశించారు. పాత పాఠశాల భవనాల మరమ్మతులు, కొత్త పాఠశాలల నిర్మాణం, ఆరోగ్య కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీలు, వంతెనలు, చెక్‌డ్యాంలకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా బైరంపల్లి, వెలుగోముల, వల్లభరావుపల్లి, సింగందొడ్డి, నెక్కొండ, లింగంపల్లి గ్రామాల్లో వంతెనల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆర్ అండ్ బీ అధికారులను కోరారు. బైరంపల్లి, వడియాల గ్రామాల్లో చెక్‌డ్యాంల నిర్మాణం, రాణిపేట--సింగంపేట, మిడ్జిల్--వెలుగోముల మధ్య బీటీ రోడ్ల నిర్మాణంతో పాటు అవసరమైన ఇతర ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. మిడ్జిల్ కేంద్రంలో ప్రతిపాదిత విగ్రహం, పార్కు ఏర్పాటుకు తగిన స్థలాన్ని గుర్తించాలని ఎమ్మెల్యే కోరగా, సబ్‌స్టేషన్ ప్రాంతంలో భూమి అందుబాటులో ఉందని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, గిడ్డంగి, మినీ స్టేడియం, ఇతర ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

అన్ని అభివృద్ధి పనులకు అవసరమైన ప్రభుత్వ భూములను గుర్తించి, అంచనా వ్యయాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. మిడ్జిల్ మండలాన్ని ఆదర్శ మండలంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ, ప్రొబేషనరీ కలెక్టర్ సాయి శివాని ఆర్ . డి.ఓ నవీన్, జెడ్ . పి.సి.ఈ.ఓ, ఇన్‌చార్జి డి. పి .ఓ వెంకట్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ సంధ్య, మిడ్జిల్ తహసీల్దార్, ఎం.పి.డి.ఓ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అంగన్ వాడి నుంచే అక్షర జ్యోతి

## బసవన్నగడ్డ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం..

## మూడేళ్లలోపు పిల్లలను అంగన్ వాడి లకు పంపాలి

### కౌన్సిలర్ బండారు విజయలక్ష్మి

వనపర్తి, జూన్ 17 (మనం న్యూస్): చిన్నారుల విద్యాభ్యాసానికి తొలి మెట్టుగా అంగన్ వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, మూడేళ్లలోపు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని వనపర్తి మున్సిపాలిటీ 31వ వార్డు కౌన్సిలర్ బండారు విజయలక్ష్మి పిలుపునిచ్చారు. బసవన్నగడ్డ కాలనీలోని అంగన్ వాడి కేంద్రంలో బుధవారం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు అక్షరాలు దిద్దించి విద్యా ప్రస్థానానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చిన్నారులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్య, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ వంటి అనేక సేవలను అందిస్తోందన్నారు. బాల్యంలోనే విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు అంగన్వాడి కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. పిల్లల మానసిక, శారీరక వికాసానికి అంగన్వాడి కేంద్రాలు పునాదిగా నిలుస్తాయని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి చిన్నారి విద్యావంతుడిగా ఎదగాలంటే తొలి అడుగు అంగన్వాడి నుంచే ప్రారంభం కావాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రం టీచర్ బి. శ్రీదేవి ఆధ్వర్యంలో ఈ కేంద్రంలోని చిన్నారులు చక్కటి విద్య ఆటపాటల్లో ప్రావీణ్యతను సంపాదిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా లావణ్య, చిన్నారుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు. చిన్నారులు ఉత్సాహంగా అక్షరాభ్యాసంలో పాల్గొనడంతో కేంద్రం సందడిగా మారింది.

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



అచ్చంపేట, జూన్ 17 (మనం న్యూస్): బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలోని ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)తో కలిసి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి విద్యాభ్యాసానికి శుభారంభం చేశారు. చిన్నారులతో మమేకమై వారి భవిష్యత్ ఉన్నతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అక్షరాభ్యాసం అనేది ప్రతి చిన్నారి జీవితంలో అత్యంత ముఖ్యమైన ఘట్టమని, విద్యకు తొలి మెట్టుగా నిలిచే ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి, క్రమశిక్షణ, సృజనాత్మకత పెంపొందుతాయని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని చదువులో రాణిస్తే సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ విద్య, ఆంగ్ల మాధ్యమ బోధన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బోధన విధానాల అమలుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించేలా చర్యలు తీసుకుంటోందని వివరించారు. సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ద్వారా విద్యపై అవగాహన పెంపొందించడంతో పాటు తల్లిదండ్రుల్లో కూడా పిల్లల చదువుపై బాధ్యత, ఆసక్తి పెంపొందించడమే ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. విద్య అనేది వ్యక్తిగత జీవితానికే కాకుండా సమాజాభివృద్ధికి కూడా పునాది అని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు బంగారు బాటలో పయనించాలంటే తల్లిదండ్రులు కూడా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాట్రాజ్ పద్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక, సాంప్రదాయ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆర్ఎంపీ డాక్టర్ల సేవలు అభినందనీయం

## - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, జూన్ 17 (మనం న్యూస్): గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఆర్ఎంపీ డాక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట పట్టణంలో తాలూకా ఆర్ఎంపీ డాక్టర్లతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని, గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణ, ప్రజారోగ్య పరిరక్షణ, వైద్య రంగ సమస్యలు, వాటి పరిష్కారాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు మొదటగా అందుబాటులో ఉండేవారు ఆర్ఎంపీ డాక్టర్లేనని, ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో వారు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలకు వెంటనే స్పందిస్తూ ప్రాథమిక చికిత్స అందించడం ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలోనూ ఆర్ఎంపీ వైద్యులు కీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు, వైద్య సిబ్బంది, ఆధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకువస్తోందని చెప్పారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వ్యాధుల నివారణ, పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఆరోగ్య అవగాహన కార్యక్రమాల నిర్వహణలో ఆర్ఎంపీ డాక్టర్లు మరింత చురుకుగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో అచ్చంపేట తాలూకా ఆర్ఎంపీ డాక్టర్లు, వైద్య రంగ ప్రతినిధులు పాల్గొని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

# గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు**

**కరపత్రాలను విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా గిరిజన యువతకు ఉజ్వల భవిష్యత్ -ఎమ్మెల్యే**



అచ్చంపేట, జూన్ 17 (మనం న్యూస్) : గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మూడు నుంచి ఆరు నెలల పాటు ఉచిత శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. శిక్షణ అనంతరం అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో శిక్షణ, ఉపాధి అవకాశాలకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యుల సహకారంతో గిరిజన యువత అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. గిరిజన యువతకు విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కేవలం విద్యార్హతలు మాత్రమే కాకుండా ప్రత్యేక నైపుణ్యాలు కూడా అవసరమని ఎమ్మెల్యే అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. హాస్పిటాలిటీ, సేవా రంగాలు, పారిశ్రామిక రంగాల్లో ప్రస్తుతం నైపుణ్యం కలిగిన యువతకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఈ అవకాశాలను గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, గిరిజన విద్యార్థులు, నిరుద్యోగ యువత అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యుల ప్రత్యేక చొరవతో యువతకు ఉపాధి కల్పించే దిశగా వివిధ రంగాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ వల్ల యువతకు ఉద్యోగ అవకాశాలతో పాటు వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, వృత్తిపరమైన అవగాహన పెంపొందుతాయని ఎమ్మెల్యే వివరించారు. శిక్షణ పొందిన యువత స్వయం ఉపాధి రంగంలో కూడా రాణించి తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడగలరని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగంలో కూడా అనేక అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, యువత వాటిని వినియోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. "గిరిజన యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ఉపాధితో పాటు ఆర్థిక స్వావలంబన సాధించి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి" అని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ సహాయక అభివృద్ధి అధికారి నాగరాజు, ఏసీఎంఓ తిరుపతయ్య, మున్సిపల్ కమిషనర్ మురళి, టౌన్ ప్లానర్ మనోజ్‌తో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. శిక్షణకు సంబంధించిన పూర్తి వివరాలను వివరిస్తూ గిరిజన యువత పెద్ద ఎత్తున నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



# పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఎస్ఐఆర్ లింగాల మండల స్థాయి కార్యకర్తల సమావేశం

**భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాటాలపై నాయకుల దిశానిర్దేశం**

అచ్చంపేట, జూన్ 17 (మనం న్యూస్) : లింగాల మండల కేంద్రంలో బుధవారం ఎస్ఐఆర్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించారు. సమావేశానికి లింగాల మండల అధ్యక్షుడు గువ్వాని నవీన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగ నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముక్కాల రంగయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు జానకమ్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండల అధ్యక్షుడు గువ్వాని నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన పోరాటాలు, గ్రామస్థాయిలో పార్టీ విస్తరణ తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని సూచించారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని కార్యకర్తలకు నాయకులు సూచించారు. ఐక్యంగా పనిచేస్తూ పార్టీ ఆశయాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని, యువతను, మహిళలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లా శ్రీనివాసులు, ప్రసాద్, హేమంత్, రవీందర్, గోలి యాదవ్ రెడ్డి, మాసయ్య, కిషోర్, తిరుపతయ్య, శ్రీరాములు, మహేష్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరితంగా సాగింది.

# నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

**ఇద్దరు మహిళలపై కేసులు నమోదు**

**7 మందిని బైండోవర్ చేసిన అధికారులు**

**భారీగా నాటు సారా తయారీ సామగ్రి స్వాధీనం**

**కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ - జి. వెంకట్ రెడ్డి**



కల్వకుర్తి రూరల్, జూన్ 17 (మనం న్యూస్) : నాటు సారా నిర్మూలన లక్ష్యంగా కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పలుచోట్ల దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా ఇద్దరు మహిళలపై కేసులు నమోదు చేయగా, సారా విక్రయాలు అరికట్టేందుకు ఏడుగురిని బైండోవర్ చేసినట్లు కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ జి. వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ పరిధిలోని తర్నికల్ తండా, రాచూర్ తండా, చారకొండ గ్రామాల్లో నిర్వహించిన దాడుల్లో అక్రమ నాటు సారా తయారీ, విక్రయాలకు సంబంధించిన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. తర్నికల్ గ్రామంలో నాటు సారా విక్రయిస్తున్న ఇద్దరు మహిళలను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. అదే గ్రామంలో అక్రమ సారా విక్రయాలను అరికట్టేందుకు ముందస్తు చర్యగా ఏడుగురిని కల్వకుర్తి తహసీల్దార్ ఇబ్రహీం ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. రాచూర్ తండాలో నిర్వహించిన దాడుల్లో 180 కిలోల నల్ల బెల్లం, 20 కిలోల పటికను స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. చారకొండ గ్రామంలో జరిగిన దాడుల్లో 300 కిలోల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడంతో పాటు 12 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ జి. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో డీటీఎఫ్ బృందం, ఎస్సైలు అరుణ, శ్రావణి, ట్రైనీ ఎస్సై చంద్రకిరణ్, సిబ్బంది జనార్ధన్ రెడ్డి, మునీందర్, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు. నాటు సారా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని, అక్రమ మద్యం తయారీ మరియు విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు.






# కనిమెట్ట గ్రామంలో భక్తి పారవశ్యం

**బొడ్రాయి, కురుమూర్తి దీపస్తంభం, పోచమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు**

**ఐదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మొక్కులు తీర్చుకున్న భక్తులు**

కొత్తకోట, జూన్ 17 (మనం న్యూస్ ) : వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు మంచి పంటలు పండాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని కోరుతూ కనిమెట్ట గ్రామస్థులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో బొడ్రాయి, కురుమూర్తి స్వామి దీపస్తంభం, పోచమ్మ ఆలయాన్ని ప్రతిష్ఠించి ఐదేళ్లు పూర్తైన సందర్భంగా బుధవారం భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామ పెద్దలు, సర్పంచ్, వార్డు సభ్యులు, భజన భక్తబృందం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. బొడ్రాయి, కురుమూర్తి స్వామి దీపస్తంభం, పోచమ్మ ఆలయం వద్ద పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు బొడ్రాయి వద్ద నీళ్లు పోసి, పూలతో అలంకరించి, నైవేద్యాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకున్న భక్తులు ఐదేళ్ల క్రితం ప్రతిష్ఠించిన ఈ పవిత్ర స్థలాల వద్ద గ్రామస్థులు తమ మొక్కులు తీర్చుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాభివృద్ధి, మంచి వర్షాలు, పాడిపంటల సమృద్ధి కోసం భక్తులు దేవతలను వేడుకున్నారు. పండగ వాతావరణం పూజా కార్యక్రమాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భజనలు, హారతులు, ప్రత్యేక భజన కార్యక్రమాలు, ప్రార్థనలతో గ్రామం భక్తిపారాయణంలో మునిగిపోయింది. పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, భక్తులు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. పూజా కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, భజన భక్తబృంద సభ్యులు పాల్గొన్నారు.

# అచ్చంపేటలో ఈ నెల 22న బీఆర్ఎస్ ప్రత్యేక అవగాహన సదస్సు

**ముఖ్య అతిథిగా మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు హాజరుకానున్నారు**

**ఎస్ఐఆర్, పార్టీ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్న బీఆర్ఎస్ నాయకత్వం**



అచ్చంపేట, జూన్ 17 (మనం న్యూస్) : జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్–ఎస్ఐఆర్)లో బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) బాధ్యతలు, విధులపై స్పష్టత తీసుకురావడంతో పాటు బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 22న అచ్చంపేట పట్టణంలోని బీకే ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, అచ్చంపేట బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త మర్రి జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం అచ్చంపేట పట్టణం లోని పటేల్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోకల మనోహర్ ఆధ్వర్యంలో అచ్చంపేట నియోజకవర్గం లోని టౌన్, అన్ని మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ కార్యక్రమంలో కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపు లు తదితర అంశాలపై పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. త్వరలో డిజిటల్ విధానంలో ప్రారంభం కానున్న బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై కూడా కార్యకర్తలకు పూర్తి స్థాయిలో దిశానిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 22న నిర్వహించనున్న ప్రత్యేక అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు హాజరుకానున్నారని మర్రి జనార్దన్ రెడ్డి వెల్లడించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట టౌన్‌తో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించడంతో పాటు ప్రజా సమస్యలపై పోరాటాలను ఉద్ధృతం చేయాలని నిర్ణయించారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనికీ

**డయేరియా ను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి**

**జిల్లా వైద్య అధికారి శ్రీనివాసులు**

మహబూబ్ నగర్ జూన్ 17 (మనం ప్రతినిధి) : జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనికీ చేశారు. జిల్లా లోని మిడ్జిల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులు మందులు వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అదేవిధం గా పాలమూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఖ్యాఎజ) కుమ్మరి వాడి లో ఆరోగ్య సిబ్బందితో ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించారు. "స్టాప్ డయేరియా"కార్యక్రమమును ప్రారంభించి అందరికి ూ=ూ ప్యాకెట్లు, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచాలని అన్నారు. 5సం. ల లోపు పిల్లలు డయేరియా గురికాకుండా అన్ని నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రతగురించి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఖ్యాఎజ పరిధిలోని ప్రజలందరి ప్రాథమిక ఆరోగ్య బాధ్యత సిబ్బంది పై ఉందని అన్నారు. కార్యక్రమములో మిడ్జిల్ వైద్యాధికారి శివకాంత్ డా. చీ. శైలజ, డా. పులి విద్య, UPHC డా. తస్లీమా ఫర్హాత్, DPO సీతారామ్ గౌడ్, డా. ప్రవీణ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వకుర్తిని స్కిల్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

**యువత కోసం ఉచిత ఏఐ - ఐటి శిక్షణ కార్యక్రమాలు**

**అమెరికా సంస్థ ఇన్ఫొడేట్ గ్లోబల్ ఐఎన్ సితో ఐక్యత ఫౌండేషన్ భాగస్వామ్యం**

**ఐదేళ్లలో 5,000 మంది యువతకు ఆధునిక నైపుణ్యాల శిక్షణ అందించడమే లక్ష్యం**

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



కల్వకుర్తి రూరల్, జూన్ 17 (మనం న్యూస్) : కల్వకుర్తి నియోజకవర్గ యువతకు ప్రపంచ స్థాయి సాంకేతిక నైపుణ్యాలు అందించి ఉపాధి అవకాశాలను విస్తరించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ కీలక ముందడుగు వేసింది. అమెరికాకు చెందిన ప్రముఖ టెక్నాలజీ సంస్థ ఇన్ఫొడేట్ గ్లోబల్ ఐఎన్ సి తో భాగస్వామ్యం కుదుర్చుకుని యువత కోసం ఉచిత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శిక్షణ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఐదేళ్లలో 5,000 మంది యువతకు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు అవసరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాల్లో శిక్షణ అందించడమే లక్ష్యమని వెల్లడించారు. గ్రామీణ ప్రాంత యువతలో అపారమైన ప్రతిభ ఉన్నప్పటికీ సరైన శిక్షణ, మార్గదర్శకత్వం లేకపోవడంతో అనేక అవకాశాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు "ఐక్యత ఫౌండేషన్ --స్కిల్ ఫ్యాక్టరీ" కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. శిక్షణతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, డిజిటల్ టూల్స్ వినియోగం, ఫ్రీలాన్సింగ్, రిమోట్ వర్క్ అవకాశాలు, స్టార్టప్‌లు, స్వయం ఉపాధి అంశాలపై కూడా ప్రత్యేక అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ రంగంలో నైపుణ్యాలకు పెరుగుతున్న ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని కల్వకుర్తి యువతను అంతర్జాతీయ స్థాయి పోటీకి సిద్ధం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్, కార్పొరేట్, అంతర్జాతీయ సంస్థల్లో కూడా యువత రాణించేలా చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎం. మల్లారెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ యువతకు ప్రపంచ స్థాయి సాంకేతిక నైపుణ్యాలు అందించేందుకు ఐక్యత ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వారిని భవిష్యత్ అవకాశాలకు సిద్ధం చేయడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావచ్చని అభిప్రాయపడ్డారు. కల్వకుర్తి యువతకు సరైన నైపుణ్యాలు, సరైన అవకాశాలు కల్పించి నియోజకవర్గాన్ని 'స్కిల్ అండ్ టెక్నాలజీ హబ్' గా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతకు అంతర్జాతీయ స్థాయి ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావడంతో పాటు కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.






# ఎస్ఐఆర్ అవగాహన కోసం పాలమూరు జిల్లా కేంద్రంలో 2k రన్

ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 17 (మనం బ్యూరో) : ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 2ఎ రన్‌ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి బుధవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం గ్రౌండ్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,...భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ నవీన్, మహబూబ్‌నగర్ తహసీల్దార్ ఘన్సిరామ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ



వెల్దండ జూన్ 17 (మనం న్యూస్) మండల పరిధిలోని కొట్ర గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బుధవారం పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంపూరి శారద చెన్నయ్య, పాఠశాల చైర్మన్ సోనీ పాల్గొని విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలను పూర్తిగా వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు విజయ కుమార్, చెన్నకేశవులు, తౌర్యా నాయక్, జహంగీర్, ప్రభావతి పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య ఉద్యోగుల హక్కుల గొంతుక టిజిఎంఈయు

**సత్యనారాయణ రెడ్డి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు**

**ఘనంగా టీజీఎంఈయు 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**




మహబూబ్ నగర్, 17జూన్, (మనం న్యూస్) : దశాబ్దాలుగా ప్రభుత్వ వైద్య ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారానికై,హక్కుల హక్కుల సాధనకై ఉద్యోగుల హక్కుల గొంతుకగా టీజీయంఈయు నిలబడి అనేక విజయాలు సాధించిందని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి అన్నారు.ఎఐటియుసి అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (టిజిఎంఈయు) 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో బ్రాంచ్ వెంకటేష్ అధ్యక్షతన ఘనంగా వ్యవస్థాపక వేడుకలను నిర్వహించారు. ముందుగా టిజిఎంఈయు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.మధుసూదన్ రెడ్డి సంఘం జెండాను ఆవిష్కరించారు.అనంతరం వైద్య ఉద్యోగుల హక్కుల పోరాటంలో నేలకొరిగిన అమరవీ-రులకు శ్రద్ధాంజలి ఘటించి ఆవిర్భావ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్య ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీజీఎంఈయు ఉమ్మడి రాష్ట్రంలోనే ప్రభుత్వ వైద్యరంగంలో గుర్తింపు సంఘంగా ఎన్నో మైలురాళ్లు దాటుతూ వైద్య ఉద్యోగుల హక్కులను సాధించి ఉద్యోగుల డిమాండ్స్ సుసాధ్యం చేసిన చరిత్ర టిజిఎంయు దని అన్నారు. టీజీఎంఈయు తాజాగా తెలంగాణ వైద్య విధాన పరిషత్తు రద్దు, 010 పద్ధ ద్వారా వేతనాలు అందించాలని వైద్య జేఏసీ ఏర్పాటు చేసి రాజీలేని పోరాటం చేసి సాధించిందని గుర్తు చేశారు.అడుక్కుంటే వచ్చేది బిక్షా అని, భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం ప్రశ్నిస్తూ ఉద్యమాల ద్వారా సాధిస్తే హక్కుల చట్టాలుగా వస్తాయని అన్నారు. ప్రజల ఆయుష్షుకు ఊపిరి పోస్తున్న వైద్య ఉద్యోగులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూడకుండా మరి సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.తక్షణ, దీర్ఘకాలిక సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.టిజిఎంఈయు రాష్ట్ర కార్యదర్శి ఎం.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వైద్య సిబ్బందిపై దాడులు దౌర్జన్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యరంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థ రద్దు చేసి కర్పూర చిను దూర వేతనాలు చెల్లించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమన పనికి సమాన వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి వైద్య ఉద్యోగి యూనియన్ చరిత్ర, పోరాట ఘట్టాలు, సాధించిన విజయాలు తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కోటేశ్వర్ రెడ్డి,కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నేత అరుణ్, అవుట్సోర్సింగ్ బ్రాంచ్ అధ్యక్షులు గోపాల్ నాయక్,సతీష్ రెడ్డి,కర్ణాకర్,నర్సింగ్ ఆఫీసర్స్ శ్రావణి, నేతలు రంగన్న, దేవానంద్, చెన్నయ్య, మొగులయ్య,బాలకోటి, అంజి,యాదయ్య, భీమయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొండనాగులలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి : అధికారులకు ఆదేశాలు

అచ్చంపేట, జూన్ 17 (మనం న్యూస్) : బల్మూరు మండలం కొండనాగుల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ బుధవారం సందర్శించి పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో మమేకమై ధాన్యం కొనుగోలు ప్రక్రియ, తేమ శాతం నమోదు, రవాణా ఏర్పాట్లు, చెల్లింపుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల శ్రమకు తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీరు, నీడ, గన్నీ బ్యాగులు, హమాలీల సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన తర్వాత అనవసరంగా వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని, తేమ శాతం నమోదులో పారదర్శకత పాటించాలని సూచించారు. ధాన్యం రవాణా, మిల్లులకు తరలింపు, రైతుల ఖాతాల్లో సకాలంలో నగదు జమ అయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాట్రావత్ పద్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాంప్రసాద్ గౌడ్, సీనియర్ నాయకులు ఖదీర్, శ్రీనివాసులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# నేడే ఉప్పల ఆశ్రమ పాఠశాల ప్రారంభోత్సవం

**నిరుపేద బాలికలకు ఉచిత, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం**

**బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు - దారమోని గణేష్**



కల్వకుర్తి రూరల్ జూన్ 17 (మనం న్యూస్) : కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉప్పల ఆశ్రమ పాఠశాల మరియు ఆశ్రమ కళాశాల ప్రారంభోత్సవం నేడు నిర్వహించనున్నట్లు ఉప్పల వెంకటేష్ సైన్యం, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు దారమోని గణేష్ తెలిపారు.రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన సొంత నిధులతో ఈ ఆశ్రమ పాఠశాల, కళాశాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు చెందిన బాలికలు, తల్లిదండ్రులు లేని లేదా తల్లి లేదా తండ్రిని కోల్పోయిన ఆడబిడ్డల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ విద్యాసంస్థలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.6వ తరగతి నుంచి ఇంటర్ వరకు పూర్తి వసతి సౌకర్యాలతో కూడిన నాణ్యమైన ఉచిత విద్యను అందించనున్నట్లు వెల్లడించారు. ఈ విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లు ప్రారంభించి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థినులకు విద్యను చేరువ చేయడం ద్వారా వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ సంస్థను స్థాపించినట్లు పేర్కొన్నారు.విద్య ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, విద్య వ్యక్తిత్వ వికాసానికి, సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఉప్పల వెంకటేష్ ఆశయమని దారమోని గణేష్ తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.నేడు జరిగే ఉప్పల ఆశ్రమ పాఠశాల, కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం సభ్యులు కంఠం రవి, జోగు విష్ణు, పెరుమాళ్ల కృష్ణ, వికాస్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండానాగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హాస్టల్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం



అచ్చంపేట, జూన్ 17 (మనం న్యూస్): శ్రీ ఉమామహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కొండానాగుల విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కళాశాలకు ప్రభుత్వ హాస్టల్ మంజూరు చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని కోరుతూ అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాలలో అధిక సంఖ్యలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారిలో చాలామంది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారేనని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి కళాశాలకు వచ్చే విద్యార్థులు వసతి సౌకర్యాల లేమితో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ హాస్టల్ ఏర్పాటు ద్వారా వారి ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. అదేవిధంగా కళాశాలలో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన, ఆధునిక విద్యా వనరుల ఏర్పాటు, తరగతి గదుల అభివృద్ధి తదితర అంశాలకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల ద్వారా ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యను కొనసాగించేందుకు హాస్టల్ సౌకర్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకోవడంతో పాటు సీఎస్ఆర్ నిధుల ద్వారా కూడా అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలను మరింత బలోపేతం చేయడం, మౌలిక వసతులను మెరుగుపరచడం, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించడం ద్వారా ఉన్నత విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## నేటి నుంచి 48 గంటలు మూడు మండలాలకు మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 17 (మనం బ్యూరో) : నేటి నుంచి మహబూబ్నగర్ జిల్లా లోని మూడు మండలాలకు మిషన్ భగీరథ నీళ్లు 48 గంటల పాటు అంతరాయం కలుగుతుందని మిషన్ భగీరథ గ్రేట్ డివిజన్ కార్యనిర్వానక అధికారి అభియాశీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేది 18-06-2026 ఉదయం 8:00 గంటల నుండి 20-06-2026 ఉదయం 8:00 గంటల వరకు మొత్తం 48 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. ఎందుకు అనగా (చీఎ) నేషనల్ హైవే 44-భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామం దగ్గర బ్లాక్ స్పాట్ రోడ్ వైండింగ్ కారణంగా మిషన్ భగీరథ పైపులైన్ మార్చడం జరుగుతుంది. అందువలన ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 48 గంటలు నీటి సరఫరా ఆపివేయడం జరుగుతుంది. మరమ్మత్తుల కారణంగా అడ్డాకల మండలశీ లోని 19 గ్రామాలకు, భూత్పూర్ మండలం లోని 11, మూసాపేట మండలంలో 19 గ్రామాలకు మె-ఒత్తం 49 గ్రామాలకు నీటి సరఫరాలో అంతరాయము కలుగునని తెలిపారు. కావున ప్రజలందరూ ఇట్టి విషయంపై సహకరించగలరని ముందస్తుగా సమాచారం తెలుపుచున్నామన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు చేయూతగా ఉచిత పుస్తకాల పంపిణీ



ఉమ్మడి గోపాలపేట గోపాల్‌పేట, జూన్ 17 మనం న్యూస్ : గోపాల్‌పేట మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటుగా ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బంగారయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బంగారయ్య మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేది విద్య మాత్రమేనని, ప్రతి చిన్నారి చదువులో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువును కొనసాగించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయురాలు శ్రీశైలమ్మ మాట్లాడుతూ విద్యార్థులు అందించిన పుస్తకాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ప్రతిభ కనబరచాలని సూచించారు. గ్రామ పెద్దలు మల్లేష్, రాములు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం చేపడుతున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. పుస్తకాలు అందుకున్న విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు. విద్యార్థుల ముఖాల్లో కనిపించిన చిరునవ్వులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## బీఈఎస్పీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు మహేష్‌కు సన్మానం

రేవల్లి , జూన్ 17మనం న్యూస్ : బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నూతన వనపర్తి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన మిద్దె మహేష్ గారిని తలుపునూరు గ్రామ బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు ఈరోజు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీఎస్పీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మిద్దె మహేష్ గారి నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ బహుజనుల హక్కుల సాధన కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షుడు మిద్దె మహేష్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, బీఎస్పీ వ్యవస్థాపకుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ బహుజన సమాజ అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తలుపునూరు గ్రామానికి చెందిన బీఎస్పీ యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు, అభినందనలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షుడిగా మిద్దె మహేష్ బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగగా, నాయకులు మరియు కార్యకర్తలు పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# నేడు జర్నలిస్టుల ఛలో హైదరాబాద్

**ఉదయం 10 గంటలకు గన్ పార్క్ నుంచి ర్యాలీ ప్రారంభం**

**నేడు హైదరాబాద్ కు వెల్లనున్న పాలమూరు జర్నలిస్ట్ లు**

**జర్నలిస్ట్ లు అధిక సంఖ్యలో తరలి రావాలి**

**టి డబ్ల్యూజె ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ పిలుపు**



మహబూబ్ నగర్ , 17జూన్,(మనం న్యూస్) : జర్నలిస్టుల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 18వ తేదీన జర్నలిస్టులఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మహబూబ్ నగర్ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ గండీటి నరసింహ, జిల్లా కార్యదర్శి మొలకల పల్లి గోపాల్ లు ప్రకటించారు. నేడు ఉదయం 10 గంటలకు రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ కు తరలివచ్చే జర్నలిస్టులతో అసెంబ్లీ వద్ద గల గన్ పార్క్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో జర్నలిస్టులతో పాటు వివిధ పత్రికల నిర్వహకులు, కేబుల్ టీవీ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ జర్నలిస్టుల పట్ల స్వరాష్ట్రంలోనే పాలకుల వివక్ష కొనసాగుతుందని, ముఖ్యంగా చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్న లిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, గత ప్రభుత్వంలో మాదిరిగానే వివక్ష కొనసాగుతుందని ధ్వజమెత్తారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు రెండేళ్ళుగా అడ్వర్టైజ్మెంట్ బిల్లులు ఇవ్వలేదని, అడ్వర్టైజ్మెంట్స్ తగ్గించారని అన్నారు. అన్ని మీడియా సంస్థలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్రికలకు ఎంప్యానల్ తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు పెంచాలని, ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ టీవి) న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఇంత వరకు సరైన నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నదని, ఈ ధోరణి విడనాడి కొత్త పాలసీతో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని మొలకల పల్లి గోపాల్ డిమాండ్ చేశారు. అదే విధంగా సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై ఈనెల 18న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.



## పాలకులు ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నారు

**ప్రజల్లో సామాజిక పరివర్తన తీసుకురావాలి**

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గద్దెపాగ మణి కుమార్**

ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 17 (మనం బ్యూరో) : క్షేత్రస్థాయిలో మహనీయుల సిద్ధాంతాలను బోధించి ప్రజల సమన్వయంతో పార్టీని బలోపేతం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గద్దెపాగ మణికుమార్ అన్నారు. బుధవారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఇటిక్యాల మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత హామీలతో సామాన్య ప్రజలను మభ్యపెడుతూ, పబ్బం గడుపుతూ కాలయాపన చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజలను సామాజిక పరివర్తన తీసుకురావడానికి కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. దేశంలో విద్యారంగానికి కృషి చేసిన మహాత్మా పూలే దంపతుల త్యాగాన్ని, దేశానికి భారత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భావజాలాన్ని, బడుగు బలహీన వర్గాలు ప్రజలు కూడా అధికారంలో ఉండాలన్నారు. బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించి రాజకీయాలు ఎలా చేయాలో అని సూచించిన మాన్యశ్రీ కాన్సీరామ్ పని విధానాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఓటు హక్కు చైతన్యంతో ప్రజల్లో సామాజిక పరివర్తనను తీసుకొచ్చి అధికారం దిశగా ప్రయాణించేటట్లు పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బహుజన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలన్నారు. సమావేశంలో జిల్లా మాజీ అధ్యక్షుడు ఆకే పోగు రాంబాబు, అలంపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు నగేష్ యాదవ్, ఆలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శాంతి రాజు, ఇటిక్యాల మండలం అధ్యక్షుడు తగరం జీవన్, సీనియర్ నాయకులు బొజ్జన్న, ఆకేపోగు సురేష్, కురువ రామకృష్ణ, బొచ్చు వెంకన్నపల్లి హుస్సేన్, రావుల చెరువు యువరాజు, రామచంద్రుడు, మహేష్, వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

వెల్దండ జూన్ 17 (మనం న్యూస్) వెల్దండ మండలం అల్లం తోట బావి తండా గ్రామపంచాయతీ పరిధిలోని కల్యాణ వాగు తండాకు చెందిన సుధీర్ నాయక్ ఇల్లు నూతన గృహప్రవేశం సందర్భంగా వీణూ. మండల పార్టీ నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు భూపతిరెడ్డి . కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ యాదవ్, జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, డిసిసి కార్యదర్శి, బాణావత్ శంకర్ నాయక్, కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షుడు పర్వత్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు,హరికిషన్ నాయక్, మాజీ ఎంపిటిసి కాడు రామ్, గ్రామసర్పంచ్ రోజా అరుణ్ నాయక్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ. సుమలత, సీనియర్ నాయకులు ఆలీ, ఎంజీ కాలనీ తండా రాందాస్ నాయక్, మాజీ సర్పంచ్ కుమార్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్, మరియు తండా నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం

**సర్పంచ్ - కేశమల్ల అనూష కృష్ణ**

**ఎంఈఓ- చంద్రుడు**



వెల్దండ జూన్ 17 (మనం న్యూస్ ) : మండల పరిధిలోని పెద్దాపూరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉచిత పాఠ్య పుస్తకాల కార్యక్రమం ఎంఈఓ చంద్రుడు గ్రామ సర్పంచ్ కేశ మల్ల అనూష కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్ చంద్రుడు, మరియు గ్రామ సర్పంచ్ అనూష కృష్ణ , మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ కృష్ణ, ఉప సర్పంచ్ ప్రసాద్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అందరితో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వం చే విద్యార్థులకు ఇవ్వబడిన ఉచిత పాఠ్య పుస్తకములు మరియు నోట్ పుస్తకముల పంపిణీ చేయబడినది. నూతన విద్యార్థుల నమోదు అభివృద్ధి అంశంపై కూడా చర్చించడం జరిగినది. సర్పంచ్ మాట్లాడుతూ నూతన విద్యార్థుల నమోదు విషయంలో మా వంతు కృషిని మేము మీకు తోడుగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగినది. పాఠశాల మౌలిక వసతుల ఏర్పాటు విషయంలో కూడా మా వంతు కృషిని మీకు అందిస్తామని తెలియజేయడం జరిగినది. 2025-2026 విద్యా సంవత్సరం లో10 వ.తరగతిలో 540 మార్కులు తెచ్చుకుని ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని చిరంజీవి శిరీషను,514 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచిన చిరంజీవి అలేఖ్యను, 513 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచిన చిరంజీవి శ్రావణ్ కుమార్, 503 మార్కులు సాధించి చతుర్థి స్థానంలో నిలిచిన చిరంజీవి పి వైష్ణవి. వీరందరినీ ఘనంగా సన్మానించడం జరిగినది. అదేవిధంగా భవిష్యత్తులో ఇలాగే మీరు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాల మేరకు మల్లాపూర్ చెంచుపెంట ప్రజలకు ఆధార్ ప్రక్రియ

**అమ్రాబాద్ మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆధార్ నమోదు కార్యక్రమం**



అమ్రాబాద్ జూన్ 17 (మనం న్యూస్) : జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు అమ్రాబాద్ మండలంలోని మల్లాపూర్ పెంట గ్రామానికి చెందిన ఆధార్ కార్డు లేని చెంచులు అదేవిధంగా ఆధార్ కార్డుల్లో పేరు, చిరునామా, జనన తేదీ తదితర వివరాల్లో పొరపాట్లు ఉన్న గిరిజనులకు బుధవారం అమ్రాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక ఆధార్ నమోదు, సవరణ శిబిరం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. లబ్ధిదారులకు రవాణాతో పాటు భోజన సౌకర్యాలు కల్పించి ఆధార్ నమోదు, సవరణ ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డిటీ సంస్థ ప్రతినిధి మల్లికార్జున్, వారి బృంద సభ్యులు పాల్గొని సహకారం అందించారు. మండల తహసీల్దార్ ప్రత్యేక చొరవ తీసుకొని చెంచులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. అలాగే గ్రామ పాలన అధికారి లక్ష్మయ్య (మన్ననూర్), కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎన్. రాములు నాయక్, మండల రెవెన్యూ సిబ్బంది, గ్రామ పాలన అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది లబ్ధిదారులు తమ ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకొని ప్రయోజనం పొందారన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫార్ముల విక్రయాలపై తనిఖీలు చేపట్టాలి

**ఎంఈఓకు వినతిపత్రం అందజేసిన బీసీ విద్యార్థి సంఘం**

**నిబంధనలు ఉల్లంఘిస్తే గుర్తింపు రద్దుతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**



అచ్చంపేట, జూన్ 17 (మనం న్యూస్) : ప్రైవేట్ పాఠశాలలు పాఠశాల పేరుతోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు విక్రయిస్తూ తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపిస్తూ సంబంధిత పాఠశాలలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం అచ్చంపేట మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ద్యాగ అనిల్ కుమార్ మాట్లాడుతూ, మండల పరిధిలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫార్ములు, ఇతర విద్యా సామగ్రిని పాఠశాల పేరుతోనే విక్రయిస్తూ, తల్లిదండ్రులను అక్కడే కొనుగోలు చేయాలని బలవంతం చేస్తున్నాయని ఆరోపించారు. మార్కెట్‌లో తక్కువ ధరలకు లభించే పుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారని విమర్శించారు. విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి పాఠశాలల పేరుతో పుస్తకాల విక్రయాలు నిర్వహించడం విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును అడ్డుపెట్టుకుని అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫార్ములు విక్రయించడం అత్యంత ఖండనీయమని అన్నారు. కావున సంబంధిత ప్రైవేట్ పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు వెంటనే ఆకస్మిక తనిఖీలు చేపట్టి, పాఠశాలల పేరుతో పుస్తకాలు, యూనిఫార్ములు విక్రయిస్తున్న అంశంపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే గుర్తింపు రద్దుతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడం ద్వారా తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గుతుందని, విద్యార్థుల ప్రయోజనాలు కాపాడబడతాయని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు అచ్చంపేట ఎంఈఓకు వినతిపత్రం సమర్పించినట్లు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ద్యాగ అనిల్ కుమార్ తెలిపారు.



# ఉచిత కరాటే శిక్షణ ముగింపు

**పాల్గొన్న గోలి శ్రీనివాస్ రెడ్డి .. కరాటే మాస్టర్ -నీరటి కుమార్**

వెల్దండ జూన్ 17 (మనం న్యూస్ ) : మండల పరిధిలోని కొట్ర గ్రామంలో వేసవి సెలవులలో విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి పాల్గొనడం జరిగింది. కొట్ర గ్రామంలో ప్రతి సంవత్సరం వేసవి సెలవుల సందర్భంగా కరాటే మాస్టర్ నీరటి కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం ఉచిత కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమంలో గోలి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థుల శిక్షణను బట్టి వివిధ బెల్టుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తుకు మన దేశానికి రాష్ట్రానికి దిక్సూచి వంటి వారు అని, వారు సరైన మార్గంలో పయనించినట్లయితే దేశం బాగుపడుతుంది అని, ప్రతి మనిషికి క్రీడలు ఎంతో ముఖ్యమని వాటి వల్ల మనిషి యొక్క శరీర దారుణ్యానికి మరియు ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి నేను ఎల్లప్పుడూ సహకరిస్తానని సభాముఖంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, మాజీ అధ్యక్షులు కానుగుల జోగయ్య, వెల్దండ మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్,నాగుల్ నాయక్, జంగిలి ప్రవీణ్, పోతేపల్లి వార్డ్ మెంబర్ గోరేటి అశోక్, పోతేపల్లి వెంకటయ్య, షాంపూరి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.





# ఐఐటీలో ర్యాంకు సాధించిన విద్యార్థినికి సన్మానం

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్- గోలి శ్రీనివాస్ రెడ్డి**

వెల్దండ జూన్ 17 (మనం న్యూస్ ) వెల్దండ మండల కేంద్రానికి చెందిన కూన శ్రీను యొక్క కూతురు హిషిత ఇటీవల వెలువడిన ఐఐటి ఫలితాలలో ర్యాంకు సాధించడం జరిగింది. గౌహతి ఐఐటీలో ర్యాంకు సాధించిన హిషితకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వెల్దండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విద్యార్థిని ఇషితకు అభినందనలు తెలియజేస్తూ, ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సమాజంలో విద్య వల్లనే గౌరవం, పొందవచ్చు అని మరి ఇతర రూపాల్లో గౌరవం పొందలేమని ఆయన తెలిపారు. హిషిత ఐఐటి ర్యాంకు సాధించినందుకు ఉపాధ్యాయులు, పలువురు నాయకులు, ఊరి ప్రజలు,వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్ట రాంరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, ఐజాక్, జంగిలి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.